
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం 24 సెప్టెంబర్ 2024





## మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని కలిసిన ఎంఎల్ఏ... మట్టా రాగమయి.

### నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి.

**సత్తుపల్లి సెప్టెంబర్23 ప్రజా జ్యోతి.**

నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం హైదరాబాద్ వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 5 మండలాలలో నూతనంగా చెక్ డామ్స్ ఏర్పాటు చేసుకోవాలని, బేతుపల్లి, లంక సాగర్ చెరువులకు రిపేర్లు ఉన్నాయని, ఎన్టీఆర్ ప్రత్యామ్నాయ కాలువ కు మరమ్మత్తులు చేపించడానికి నిధులు కావాలని ఆయనను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి అభివృద్ధికి నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా నియోజకవర్గంలో చెక్ డ్యాములు ఏర్పాటు చేస్తే, నీరు నిల్వ ఉంటుందని, రైతులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని, బేతుపల్లి ,లంకా సాగర్, ఎన్టీఆర్ కాలువ రిపేర్లు చేయడం ద్వారా నీటి వృధాను అరికట్టవచ్చుని, వీటి ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, రైతుల అభివృద్ధి కోసమే మంత్రిని కలిశాను అన్నారు.

## ఎస్సార్ విద్యాసంస్థల ధన దాహానికి బలవుతున్న విద్యార్థులు

**అధికారులు యాజమాన్యం నిర్లక్ష్యం తో పిల్లలు బలి**

**ఎస్ ఆర్ కాలేజీలో ఇప్పటివరకు ఆరుగురు మృతి**

**అధికారుల అండదండలు రాజకీయ నాయకుల స్నేహస్తంతో బలి పశువులుగా మారుతున్న విద్యార్థులు**

**ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:**

జిల్లా కేంద్రంలోని పోలీస్ కాలనీ రోడ్ లో గల ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు పిట్టల రాలుతున్న అధికారులు ఎవరు నేటి వరకు చర్యకు తీసుకుపోవటం తో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం రాత్రి ఈ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న మట్టపల్లి లోకేష్ అనే విద్యార్థి ని కొట్టి చంపారని తల్లిదండ్రుల ఆరోపిస్తుండగా యాజమాన్యం ఈ విషయంపై మాట్లాడకపోగా సోమవారం రాత్రి వరకు కనీసం చనిపోయిన పిల్లవాడిని వారి తల్లిదండ్రులకు చూపించకపోవడం గమనార్హం. ఆదివారం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో లోకేష్ - మిగతా9లో






## కొలువుదీరిన నేలకొండపల్లి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి..




**కూసుమంచి సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి**

నేలకొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం పదవి ప్రమాణ స్వీకారం సోమవారం సాయంత్రం వ్యవసాయ మార్కెట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ పదవి ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత చైర్మన్ గా వెన్నపూసల సీతారాములు ,వైస్ చైర్మన్ గా కొడపర్తి సురేష్ చేత డిఏంఓ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మార్కెట్ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు.. ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి సేవ చేసిన పదవులు నిర్వహించలేదు.. కానీ పార్టీ కోసం, నమ్ముకున్న వాళ్ళు కోసం ధైర్యంగా నిలబడితే పదవులు వాటంతట అవే వస్తాయి అని అన్నారు. తనకు అవకాశం కల్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ అభివృద్ధి కోసం ,పార్టీ - మిగతా9లో

# ఖమ్మం వరద బాధితులకు ఆర్థిక సహాయం...!










## అరుణోదయ మెరిట్ స్కూల్

పెనుబల్లి, సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి : పెనుబల్లి మండల కేంద్రంలోని అరుణోదయ మెరిట్ స్కూల్ నందు సోమవారం ఖమ్మం వరద బాధితులకు ఆర్థిక సహాయంగా 8 క్వింటాల బియ్యాన్ని ఐదువేల రూపాయల నగదును అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై వారి చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శంకర్ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే సూక్తిని వివరించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో సంభవించిన వర్ష బీభత్సంతో సర్వం కోల్పోయిన ఖమ్మం ప్రాంత ప్రజలకు తమ వంతు సహాయం చేయాలనే దృక్పథంతో విద్యార్థుల సహకారంతో 8 క్వింటాల బియ్యాన్ని సేక రించడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులు తోటి మనిషికి సహాయం చేయాలి అనే లక్షణాన్ని అవలంబించుకుంటారని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ ర్యాంకులతో పాటుగా సమాజ సేవలో ముందున్న అరుణోదయ విద్యార్థులను అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని చప్పట్లతో హర్షం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శంకర్, శ్రీను, పాఠశాల ప్రిన్సిపల్ వి.వి.వి ప్రసాద్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, చీకటి చిన్న నరసింహారావు, బొర్రా కోటేశ్వరరావు, వంగా దామోదర్ రావు, పొట్లపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొని ఒకరి మృతి





వైరా, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా వైరా మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీ కోళ్ల వ్యాను ఢీకొట్టడంతో తమ్మిశెట్టి గోపి (20) మృతి చెందాడు. ప్రమాదంలో మరో వ్యక్తికి తీవ్ర గాయాలు. అయ్యాయి తల్లాడ నుండి కోళ్లను ఖమ్మంలో దిగుమతి చేసి తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో తల్లాడవైపు వెళుతుండగా వైరా పోలీస్ స్టేషన్ ఎదురుగా రోడ్డు పక్కన నిలిపిన లారీని అతివేగంగా వచ్చిన కోళ్ల వ్యాను ఢీకొనడంతో వ్యాను ముందుగా నుజ్జు నుజ్జు కావడంతో క్లీనర్ గోపి వ్యాను లోపల ఇరుక్కుపోవడంతో నుజ్జుఅతి కష్టం మీద స్థానికులు పోలీసులు బయటకి తీశారు. అప్పటికే వ్యాన్ క్లీనర్ గోపి తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. వ్యాను డ్రైవర్ కు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ప్రమాదం లో మృతి చెంది గాయపడ్డ వ్యక్తులను తల్లాడ కి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై భాగ్యరాజు పోలీసులు కేసు నమోదు చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



పెనబల్లి, సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి:పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల అంబేత్కర్ నగర్ కి చెందిన గుడా వెంకటేశ్వర రావు గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా నిరుపేద కుటుంబం అయిన వెంకటేశ్వరరావు కుటుంబానికి అదే గ్రామానికి చెందిన అంబేత్కర్ యూత్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు విరాళాలు సేకరించి 11 వేల రూపాయలు ఆ కుటుంబానికి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని తెలియ జేస్తూ ప్రార్దించే పెదవులు కన్నా సహయం చేసే చేతులు మిన్న అన్న సూక్తి కి నిదర్శనం గా నిలిచారు. ఈ కార్యక్రమం లో కుప్పెనకుంట్ల అంబేత్కర్ నగర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి.



తాసిల్దార్ కె సునీత ఎల్జిబెత్.

ముదిగొండ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ) :ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కె సునీత ఎలిజిబెత్ అన్నారు. ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇరిగేషన్,రెవెన్యూ సమస్యలపై మూడు దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించినట్లు ఆమె తెలిపారు.సమస్యలను త్వరతిగతిన పరిష్కరి స్తామని ఆమె చెప్పారు.ఈకార్యక్రమంలో ఎంపీఓ వాల్మీకి కిషోర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు అలుగు కాలువ మరమ్మత్తులకు శ్రీకారం

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



కల్లూరు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి): ఇటీవల కురిసిన వర్షాలకు వరదలు రావడం వల్ల పెద్ద చెరువు అలుగు కి మట్టి పేరుకుపోయి చెట్లు భారీ గా పెరగడంతో రైతుల కోసం అలుగు కాలువ మరమ్మత్తు పనులకు శ్రీ కారం చుట్టి ప్రారంభించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయా నంద్.స్థానిక రైతులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి పెద్ద చెరువు అలుగు మరమ్మత్తులు చేసి ఆదుకోవాలని రైతులు తెలియజేసిన వెంటనే సానుకూలంగా స్పందించిన రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సంబంధిత అధికారులు ద్వారా పెద్ద చెరువు పూడిక పనులు దగ్గరుండి ప్రారంభించడం జరిగింది. సమయానికి స్పందించి చెరువు పనులు చేపట్టి రైతుల పంట పొలాలకు నీరు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయా నంద్ కి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కల్లూ రు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సీనియర్ నాయకు లు పసుమర్తి చంద్రరావు, లక్కినేని రమేష్,ఏనుగు సత్యం బాబు, ఆళ్లకుంట నరసింహారావు, పట్టణ,మండల కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి చేబ్రోలు వెంకటేశ్వర్లు పరామర్శ



బోనకల్,సెప్టెంబర్23, ప్రజాజ్యోతి:మండలంలోని రావినూతల ఎస్సీ కాలనీ కి చెందిన ఇండ్ల బాబు గత కొంతకాలంగా అనా రోగ్యంతో ఉన్నారు. బాబును మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఇండ్ల బాబు పూర్తిగా కోలుకోవాలని, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తన చికిత్సకు తప్పకుండా సహకరిస్తామని చెబ్రోలు వెంకటేశ్వర్లు భరోసా ఇచ్చారు.గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆర్థిక సహాయం అందజేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకు లు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యేచే జోనల్ ఆటల పోటీలు ప్రారంభం..

### జోనల్ కన్వీనర్ ప్రసూన కుమారి..



తల్లాడ, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్): లితల్లాడ మండలంలోని డాన్ బోస్కో స్కూల్లో జోనల్ స్థాయి పాఠశాలల ఆటల పోటీలు నిర్వహించినట్లు జోనల్ గేమ్స్ కన్వీనర్ ప్రసూనకుమారి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తల్లాడ, వైరా, కొనిజర్ల, ఏన్కూరు మండలాల విద్యార్థులకు ఈ పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఉదయం 10 గంటలకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా పోటీలు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలతో పాటు భోజన వసతి కల్పించామని, క్రీడాకారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు హెచ్ఎంలు పాల్గొన్నారు.

## వరద బాధితులకు బిల్లుపాడులో 33 క్వింటాళ్ల బియ్యం వితరణ..



ఖమ్మంలో వరద బాధితులకు తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన పలువురు దాతలు ముందుకొచ్చి 33 క్వింటాళ్ల బియ్యాన్ని వితరణగా అందించారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాల మేరకు వీటిని సేకరించారు. జక్కంపూడి కిషోర్, సామినేని రామ అప్పారావు ఆధ్వర్యంలో బియ్యాన్ని సేకరించారు. ఈ సందర్భంగా సోమవారం ఆటోలో బియ్యాన్ని సత్తుపల్లికు తరలించారు. ఈ కార్యక్రమంలో కాళ్ల నాయకులు దీవెల కృష్ణయ్య, పులబాల శ్రీను, డాక్టర్ రామకృష్ణ, జక్కంపూడి చంద్రశేఖర్, రమేష్, బిరాందాస్, గ్రామస్తులు ఉన్నారు.

## రాముల మృతికి నివాళులర్పించిన మట్టా.



సత్తుపల్లి సెప్టెంబర్23 ప్రజా జ్యోతి.:ఉత్తమ ఫోటో గ్రాఫర్, పట్టణానికి సుపరిచితమైన వ్యక్తి, దివ్యాంగుల సంఘానికి అధ్యక్షుడిగా ఉన్న పసల రాములు సోమవారం మృతి చెందడంతో, విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి నివాసానికి వెళ్లి, ఆయన మృత దేహానికి ఘన నివాళులర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, రఫీ, యునిస్, గాదే చెన్నారావు కమల్ పాష తదితరులున్నారు.

# బీటెక్ ఫలితాలలో సాయిస్ఫూర్తి అగ్రస్థానం.

సత్తుపల్లి సెప్టెంబర్23 ప్రజా జ్యోతి.:మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో, సోమవారం ప్రకటించిన బీటెక్ రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో అగ్రస్థానంలో నిలిచిందని, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఊటుకూరి శేషారత్నకుమారి సోమవారం తెలిపారు. ఈ.ఈ.ఈ బ్రాంచ్ లో ఎస్.కె రహిమత్ పాషా8.6, కనపర్తి గోపీచంద్ 8.55, మెకానికల్ విభాగం నుండి మోరంపూడి హేమంత్ 8.35, జి.రామకృష్ణ8.2, ఈ.సి.ఈ విభాగం నుండి మానికల సాయి8.9, తొర్లపాటి రమ్య 7.8, సి.ఎస్.సి నుండి ఇందు8.95, పాలెం హరికీర్తి8.8, అమృత వాగ్దేవి 8.8, సి.ఎస్.ఎం షేక్ సమీరా 9.1, చిరుమామిళ్ల వర్షిని, 8.95, చెన్ను సాయి మైథిలి 8.75, పందిటి తేజశ్రీ 9.05 మంచి జిపిఏలతో ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటెరో ఫార్మాస్యూటికల్స్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బండి పార్థసారధి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ బండి అన్విదా కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. అనంతరం కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జేఎన్టీయూ ప్రకటించిన ఫలితాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో అగ్రస్థానం సంపాదించడం అభినందనీయమని విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తరలింపు దీక్షలకు పలు సంఘాల సంఘీభావం





ఖమ్మం, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి : స్థానిక దానవాయిగూడెం ప్రాంతంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను తరలించాలని గత నాలుగు రోజులుగా పార్టీలకతీతంగా డంపింగ్ యార్డ్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలకు సోమవారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక , వీరనారీమణుల ఆశయ సాధన సమితి లు సంఘీభావం ప్రకటించాయి . ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రు నాయక్ , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , ఉపాధ్యక్షురాలు త్రివేణి , గౌరవ సలహాదారులు పుల్లూరు నాగయ్య లు ఈ సందర్భంగా మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ వల్ల స్థానిక ప్రజానీకం పడుతున్న బాధలను వెల్లడించారు . ప్రజల కోరిక మేరకు ఇక్కడి నుండి డంపింగ్ యార్డ్ ను తరలించాలని డిమాండ్ కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు భవాని , జ్యోతి తదితరులు పాల్గొన్నారు .

# రహదారి కోసం సువర్ణాపురం గ్రామస్తులు ధర్నా.





ముదిగొండ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ) : ఖమ్మం-కోదాడ జాతీయ రహదారి నుండి ముదిగొండ వద్ద సువర్ణాపురం గ్రామానికి వెళ్లేందుకు దారి ఇవ్వాలని కోరుతూ నేషనల్ హైవేపై సోమవారం ఇరు గ్రామాల గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. దీంతో ఘటనా స్థలానికి నేషనల్ హైవే ఇంజనీరింగ్ అధికారులు చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడి సువర్ణాపురం గ్రామానికి వెళ్లే దారికి అడ్డంగా ఉన్న సిమెంట్ దిమ్మెలను తొలగించారు. గ్రామానికి రహదారి ఏర్పాటు ఉంటదని అధికారులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నా విరమించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పసుపులేటి దేవేంద్రం, లలక్ష్మణ్,జెట్టి వినోద్, రావులపాటి శ్రీనివాసరావు,మందరపు శ్రీనివాసరావు,ముదిగొండ యూత్ నాయకులు మల్లారపు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపాలెం లో ప్లాట్లు కోల్పోతున్న బాధితులు ఆందోళన



ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి: రఘునాధపాలెం మండలం , రఘునాధపాలెం గ్రామ సర్వే నెం.218లోని ప్రభుత్వం ద్వారా %=.ఙ.ా.చీశీ.దీ%/1529/2007లో శాంక్షన్ చేసి , 2018వ సంవత్సరంలో 725 మందికి ఇంటి స్థాలాలు ఎలాట్ మెంట్ చేసి పట్టాలు ఇచ్చారని , మాకు పట్టాలు వచ్చిన వెంటనే ఇండ్ల నిర్మాణం చేయు నిమిత్తం బేస్మెంట్లవరకు తల ఒక లక్ష రూపాయల వరకు ఖర్చు చేశామని , కాని ఈ ఏరియాలో కరెంట్ సౌకర్యం , నీటి సౌకర్యం లాంటి కనీస సౌకర్యాలు లేకపోవడం వలన మరియు కోవిడ్ - 19 లాక్ డౌన్ కూడా ఇదే సమయములో రావడంతో మా అందరికి ఆర్థిక ఇబ్బందులు ఏర్పడడంతో ఇండ్ల నిర్మాణం చేయలేకపోయామని రఘునాధపాలెం సర్వే నెం.218లోని ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లు కోల్పోతున్న బాధితులు కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టి అట్టి విషయాన్ని అధికారులకు తెలియజేశారు . ప్రభుత్వ సహకారం కోరగా, గత ప్రభుత్వం వారు ఇంటి నిర్మాణానికి జే ఓ, ఈ ఈ రూ.3.00 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించి యున్నారు . ఎన్ హెచ్ తదుపరి వచ్చిన కొత్త ప్రభుత్వంలో మాకు న్యాయం జరుగుతుందని ఎదురు చూచుచుండగా మాకు కేటాయించిన స్థలాల ప్రాంతం గుండా "నాగపూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే" నిర్మించుటకు గాను సర్వే జరిగినది . ఈ రోడ్ నిర్మాణం మా స్థలాల గుండా పోవుట వలన నిరుపేదలమైన మాకు తీవ్ర అన్యాయం జరుగుతుంది . అతి నిరుపేదలమైన , రోజువారీ కూలీలలమైన మాకు ప్రభుత్వం ఇచ్చిన ఈ స్థలాలు తప్ప వేరే ఏవిధమైన ఆధారము లేదు . కావున ప్రస్తుతం అట్టి ప్లాట్ల యందు "అమరావతి నాగపూర్ హైవే" వెళుటకు గాను సర్వే జరిగినది - దీనికి సంబంధించి రోడ్డు క్రింద మా ప్లాట్స్ పోకుండా అలైన్ మెంట్ మార్పు చేయుట గాని లేదా రొడ్డు క్రింద పోవు ప్లాట్ ఓనర్స్కు రీసర్వే చేసి కంపెన్సేషన్ గాని లేదా ఆయొక్క స్థలానికి దగ్గరలో మాకు ప్లాట్స్ ఇచ్చి రూ.5 లక్షలు గృహనిర్మాణానికి ఇప్పించగలరని కోరారు .

# సీతారామిరెడ్డి, బాలసౌరి ఆధ్వర్యంలో బియ్యం అందజేత..



తల్లాడ, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్): లితల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన దాతలు ఖమ్మం వరద బాధితులకు 8 క్వింటాళ్ల బియ్యాన్ని సేకరించారు. గ్రామ మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, నాయకులు బండి బాలసౌరి ఆధ్వర్యంలో గ్రామస్తుల నుండి బియ్యాన్ని సేకరించారు. ఈ సందర్భంగా వాటిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరాశ్రయులైన కుటుంబాలకు అండగా ఉండేందుకు తమ వంతు సాయంగా బియ్యాన్ని అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సిలువేరు సైదులు, శీలం వెంకటనారాయణ రెడ్డి, గుర్రాల రామకృష్ణారెడ్డి, యల్లంకి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి దెబ్బకు కుప్పకూలుతున్న ప్రభుత్వ కార్యాలయం...

**38 సంవత్సరాలకే భవనం శిథిలావస్థకు.**

**సింగరేణి బ్లాస్టింగ్ టైం లో సిబ్బంది బయటే గడపాలి...**

**గత ప్రభుత్వ హయాంలో పట్టించుకోని.. వ్యవసాయ మార్కెట్ కార్యాలయం.**

**ఏటా కోట్ల ఆదాయం ఇస్తున్న పట్టించుకోని ప్రభుత్వ వైనం..**

**ఏ క్షణమైన బ్లాస్టింగ్ దాటికి కుప్పకూలవచ్చు...**

**పట్టించుకోకుండా ఉంటే ప్రాణం నష్టం కూడా జరగవచ్చు. ..**

**ఏడాదికి 5 కోట్ల వరకు ఆదాయం.**

**ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోకుండా వుంటే కూలిపోతుంది.**











సత్తుపల్లి సెప్టెంబర్23 ప్రజా జ్యోతి. :వేలకోట్లతో సత్తుపల్లి ని అభివృద్ధి చేసినా... గత పది ఏళ్లలో అభివృద్ధికి నోచు కోకుండా, అభివృద్ధి అంటే తెలియకుండా, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ద యనీయ, దిక్కుతోచని, కూల టానికి సిద్ధంగా ఉందని చెప్పుకోవడానికి ,ఏమాత్రం అతిశయోక్తి లేదని నిరూపిస్తుంది. దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు 1986 వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం మార్కెట్ పైన కోట్లలో ఆదాయం ఇస్తున్న, కనీసం 10మంది సిబ్బందికి జీవనాన్ని అందిస్తున్న, ఈ కార్యాలయం సింగరేణి వచ్చిన ముహూర్తం ఎలాంటిదో గాని, ఒక్క దెబ్బకు శిథిలావస్థకు చేరుకుంది. పట్టణ శివారులోని వెంగళరావు నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్ కార్యాలయం సింగరేణి బ్లాస్టింగ్ సమయంలో ఊగిపోతుంది. బ్లాస్టింగ్ సమయంలో సిబ్బంది కచ్చితంగా బయటికి రావాల్సిందే లేదంటే పై పెచ్చు కలు ఊడి మీద పడిన సంఘటన కోకోల్లలు ఉన్నాయి. ఎక్కడో మారుమూలన కాకుండా, పట్టణంలో ఉన్న ఈ భవనం అభివృద్ధికి నోచుకోక పోవటం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోని నూతన భవనాన్ని ఏర్పాటు చేస్తే ఆ కార్యాలయానికి వెళ్ళటానికి రైతులకు ఇబ్బంది ఉండదు.జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్లి నూతన బిల్డింగ్ నిర్మిస్తా... ఏ.ఎం.సీ చైర్మన్ ఆనంద్ బాబు. గత పది సంవత్సరాల నుంచి వ్యవసాయ మార్కెట్ శాఖ పై ఎవరు పట్టించుకోకపోవడంతో, టిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం వల్ల, అభివృద్ధి ఎరుగని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం గత పాలకులకు కనిపించకపోవడం, ఎందుకని నూతన భవనం నిర్మించలేదో కానీ....ఇటీవల నూతనంగా ఎన్నికైన సత్తుపల్లి, వేంసూర్ వ్యవసాయ మార్కెట్ పదవి నాకు దక్కటం అభినందనీయమని, బిల్డింగ్ శిథిలావస్థలో చూసి నిర్ఘాంత పోయాను అని, ఈ విషయాన్ని జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే రాగమయి దయానంద్ వారి దృష్టికి తీసుకెళ్లి నూతన బిల్డింగ్ తీసుకొచ్చి, రైతులకు మంచి సౌకర్యాలు అందించడానికి కృషి చేస్తా అన్నారు. సింగరేణి సంస్థలు చాలా ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలు నివాస గృహాలు దెబ్బతింటున్నాయని, ముందు ముందు సింగరేణి ద్వారా చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉన్నదని, కనీసం సింగరేణి పట్టించుకోని, ఇలాంటి పనులు పునరావృతం కాకుండా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి నూతన బిల్డింగ్ నిర్మించేందుకు కృషి చేపిస్తాను.

# సాగు చేసిన జామాయిల్ నరికివేతకు అనుమతివ్వండి




## అటవీశాఖాధికారికి సిపిఐ వినతి

ఖమ్మం, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి : గిరిజనులు వన సంరక్షణ సమితి ద్వారా సాగు చేసిన జామాయిల్ పంట నరికి విక్రయించేందుకు అనుమతి ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో గిరిజనులు అటవీ శాఖాధికారికి విజ్ఞప్తి చేశారు. సోమవారం అటవీ శాఖాధికారులకు వినతి పత్రం సమర్పించారు. 2000 సంవత్సరంలో పెనుబల్లి మండలం గట్టుగూడెం ఫారెస్టు బీట్ లో వన సంరక్షణ సమితి ద్వారా 13 హెక్టార్లలో జామాయిల్ పంటను సాగు చేయడం జరిగిందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. వాస్తవానికి ఐదేండ్లకే జామాయిల్ను కటింగ్ చేయాలని కాని 24 ఏళ్లు గడిచినా కటింగ్ చేసేందుకు అనుమతి ఇవ్వకపోవడంతో గాలికి చెట్లు విరిగి పోతున్నాయని గిరిజనులు అటవీ అధికారులకు తెలిపారు. వన సంరక్షణ సమితి సభ్యులు కుటుంబాలతో కలిసి జామాయిల్ను పెంచేందుకు చేసిన శ్రమ వృథా అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దరఖాస్తులను పరిశీలించిన అటవీ శాఖాధికారులు వారం రోజుల్లో అనుమతులు ఇస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్, నాయకులు తాటి వెంకటేశ్వరరావు, కొమ్మినేని సుధాకర్, వన సంరక్షణ సమితి చైర్మన్ పి.పుల్లయ్య, సభ్యులు జోగయ్య, సావిత్రి, వెంకటేష్, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ చక్రవర్తి ది ముమ్మాటికి హత్యే..?

**- న్యాయం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధం**

**- తాము చెప్పినట్టే ఫిర్యాదు రాయాలంటూ సిఐ వత్తిడి**

**- విలేకరుల సమావేశంలో మృతిని బంధువుల ఆవేదన**




ఖమ్మం క్రైమ్, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి : మా కుమారుడు కళ్యాణ చక్రవర్తి ది ఆత్మహత్య కాదు ముమ్మాటికి హత్యేనని మృతిని తండ్రి మల్లినేని ప్రసాద్, బాబాయిలు మల్లినేని భాస్కర్, వెంకటేశ్వర్లు, మామయ్య వెంకటనారాయణ ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... మల్లినేని కళ్యాణ్ చక్రవర్తి (29) గతంలో ఖమ్మంలో ఉద్యోగం చేశాడు. ఆ సమయంలో తన స్నేహితులకు అప్పుగా డబ్బులు ఇచ్చాడన్నారు. ఈనెల 15న ఇందిరానగర్లో గతంలో తాను కిరాయి కున్న రూమ్ దగ్గరకు డబ్బుల వసూళ్లకు వెళ్లి అడిగినప్పుడు ఇద్దరు బుల్లెట్ పై బెదిరించారని కొందరు స్థానికులు చెప్పారని ఆరోపించారు. ఖమ్మం వచ్చిన కళ్యాణ్ చక్రవర్తి సాయంత్రం 4:15 గంటలకు కనస్ట్రక్షన్ జరుగుతున్న బిల్డింగ్ మీద నుండి పడి చనిపోతే రాత్రి 7:45 కి పోలీసులు సమాచారం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాన్ని అన్నం శ్రీనివాసరావు ద్వారా మార్చురుకి తరలించారన్నారు. కానీ మృతుని తెల వెంట్రుకలు గోడపై అతికి ఉన్నాయని, రెండు కాళ్లు, చేయి విరిగిపోయి ఉన్నప్పటికీ ఆత్మహత్యగా సృష్టిస్తున్నారని బాధను వ్యక్తం చేశారు. కళ్యాణ్ చక్రవర్తి ఆత్మహత్య చేసుకునే అంత పిరికివాడు కాదని అప్పు తీసుకున్న వారి నుండి డబ్బులు వసూలు చేయడానికే ఖమ్మం వచ్చాడని అన్నారు. ఖమ్మం టూ టౌన్ లో ఆత్మహత్య కాదు ఇది హత్య అని ఫిర్యాదు చేయటానికి వెళితే అక్కడ సీఐ నేను చెప్పినట్టుగా ఫిర్యాదు రాసిస్తేనే తీసుకుంటామని చెప్పి ఫిర్యాదు తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఎటువంటి విచారణ చేపట్టలేదని, మృతుని ఫోన్ కాల్ ఆధారంగా విచారం జరపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. తాము ఎంతటి న్యాయ పోరాటానికి సిద్ధమని, జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# కమ్యూనిస్టు పార్టీలకు పూర్వవైభవంకు నిదర్శనమే శ్రీలంక విజయం.

**భారత ప్రజలకు బాధలు ఉన్నంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా ఎగురుతుంది. సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బండి రమేష్.**

**ఉత్సాహంగా కొనసాగిన గ్రామ శాఖ మహాసభ.**



ముదిగొండ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ) : కమ్యూనిస్టు పార్టీ పూర్వవైభవానికి నిదర్శనమే శ్రీలంక అధ్యక్ష పదవి ఎన్నిక విజయమని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బండి రమేష్ అన్నారు.సిపిఐ(ఎం) గ్రామసభల్లో భాగంగా మండలపరిధిలో పెద్దమండవ గ్రామంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ పార్టీ సీనియర్ నాయకులు యడ్లపల్లి నరసింహారావు అధ్యక్షతన సోమవారం ఉత్సాహంగా జరిగింది.ఈమహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.కమ్యూనిస్టు పార్టీలు రాబోయే కాలంలో శక్తివంతంగా మారుతాయన్నారు.కమ్యూనిస్టు పార్టీల బలపడతాయనే దానికి ఉదాహరణ శ్రీలంక అధ్యక్షులు ఎన్నికని ఆయన గుర్తు చేశారు, అధికారంలో ఉన్న బిజెపి,కాంగ్రెస్ పార్టీలు అతికొద్ది కాలంలో ప్రజలకు దూరమయ్యారన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో విఫలం చెందారని, వరదలకు నష్టపోయిన రైతు,ప్రజా కుటుంబాలను పాలకులు ఆదుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.ఏపదవిలేని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు,నాయకులు ఆపదలో ఉన్న వరద బాధితులకు అండగా ఉన్నారని ఆయన చెప్పారు. భారత జాతికి బాధలు ఉన్నంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా ఎగురుతూనే ఉంటుందన్నారు.సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి ప్రపంచ దేశాలతోపాటు,భారతదేశ ప్రజలు కంటతడి పెట్టారన్నారు.ఏచూరికి ఎలాంటి పదవి లేకపోయినా ప్రజల వెంటే నడిచారన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు,నాయకులు ఆశల కోసం కాకుండా ఆశయం కోసం నిలబడతారన్నారు.ఈప్రాంతంలోనే కమ్యూనిస్టు పార్టీ కోటాలుగా నిలిచిన పల్లెల్లో అమరవీరులు తాళ్లూరి వైకుంఠం,గండ్లూరి కిషన్ రావు,గండ్ర వీరభద్రారెడ్డి త్యాగాలతో ఎర్రజెండా మరింత ఎరుపెక్కిందన్నారు.సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వాసిరెడ్డి వరప్రసాద్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ(ఎం) గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. తొలిత గ్రామ పధాన సెంటర్లో బండి రమేష్ ఎర్రజెండాను ఆవిష్కరించి అమరులు సీతారాం ఏచూరి,చిత్రపటానికి పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మహాసభ ప్రాంగాణంలో పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి బసవయ్య ఎర్రజెండాను ఎగరవేయగా గ్రామ అమరవీరులు తాళ్లూరి వైకుంఠం,కోపూరి రామయ్య చిత్రపటాలకు పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా తిరిగి రెండవసారి మాదారపు శ్రీనివాసరావుని శాఖ సభ్యులు ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండి పద్మ,మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,మండల నాయకులు టిఎస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య,కందిమల్ల తిరుపతి,మందరపు వెంకన్న,పద్మావతి,కోలేటి అరుణ,రాయల శ్రీనివాసరావు,గ్రామ నాయకులు మాదారపు సత్యనారాయణ,కుక్కల ముత్తయ్య కందిమల్ల రామారావు,గుత్తికొండ మంగయ్య అబ్బూరి బుచ్చిబాబు,తాళ్లూరి రామనాథం,అబ్బూరి ప్రసాద్,అబ్బూరి వెంకటేశ్వర్లు,సిరికొండ సత్యం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్సిని సందర్శించిన జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు.



ముదిగొండ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ) : మండల కేంద్రమైన ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యశాఖ ఆరోగ్య ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామారావు,జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈసందర్భంగా ఆసుపత్రిలో పలు రికార్డులతోపాటు,ల్యాబ్,రోగులకు అందిస్తున్న సేవలను వారు పరిశీలించారు.వైద్యాధికారి అంకం అరుణాదేవితో మాట్లాడి ఎన్సిడి ప్రోగ్రాం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.బిపీ,షుగర్ మాత్రలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నారు.ఈకార్యక్రమంలో సిహెచ ఓ మధుసూదన్ రావు, పిహెచ్ఎన్ రాణి,సూపర్వైజర్స్ లత, పద్మావతి, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డిబోయిన రామారావు,స్టాఫ్ నర్స్ కుమారి,ఫార్మసిస్ట్ సత్యవతి,డీఈఓ ఉపేందర్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రావడం లేదని యువకుడు ఉరి పెట్టుకోని ఆత్మహత్య.





ముదిగొండ సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి ) : భార్య కాపురానికి రావటం లేదని ఓ యువకుడు మనస్థాపం చెంది ఇంట్లోనే ఉరి పెట్టుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలపరిధిలో బాణాపురంలో సోమవారం జరిగింది.పోలీసుల కథనం ప్రకారం.. బాణాపురం గ్రామానికి చెందిన బాణాల శ్రీనివాస్ (21) అనే యువకుడు హైదరాబాదులో ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు.గత సంవత్సరం క్రితం సూర్యాపేట జిల్లా,కోదాడ మండలం బరాఖత్ గూడెంకు చెందిన ఓ అమ్మాయిని ప్రేమించి శ్రీనివాస్ పెళ్లి చేసుకున్నాడు.భార్యభర్తల మధ్య మనస్పర్ధలు వచ్చి భార్య పుట్టింటికి వెళ్లిపోయిందని,ఈనెల 22న శ్రీనివాస్ అత్తారింటికి వెళ్ళగా అక్కడ ఘర్షణ చోటుచేసుకుంది.దీంతో భార్య కాపురానికి రావడం లేదని,ఇంటికి వచ్చి జీవితంపై విరక్తితో ఇంట్లోనే దుప్పటితో ఉరి పెట్టుకొని శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు.మృతుడు శ్రీనివాస్ తండ్రి బాణాల కృష్ణ ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు సీఐ ఓ మురళి తెలిపారు.

# పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులు వెంటనే పూర్తి చేయాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు
యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి పంట పొలాలకు నీళ్లు అందించాలి
పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరావు జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలన





ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబరు23, ప్రజా జ్యోతి:పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి మంగళవారం నాడు రైతులకు సాగునీరు అందజేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం మంత్రి పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి పరిశీలించి జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పునరుద్ధరణ పనులు పూర్తి చేసి రైతులు ఇబ్బంది పడకుండా మంగళవారం నాటికీ సాగునీరు అందించాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.పనుల పరిశీలన కార్యక్రమంలో మంత్రి వెంట ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, ఇఇ అనన్య, అధికారులు, తదితరులు ఉన్నారు.

# సాగర్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.

మరమత్తు పనుల్లో తీవ్ర జాప్యం
అధికారులపై మంత్రి తుమ్మల ఆగ్రహం
పనులను తీరును పరిశీలించిన మంత్రి తుమ్మల
సమన్వయ లోపంతోనే పనుల్లో జాప్యం
పనులు జాప్యంపై మంత్రి ఉత్తమ్ మరియు ఇరిగేషన్ కార్యదర్శి కి ఫోన్
పంటలు ఎండిపోతున్నాయని రైతుల్లో ఆందోళన
పంటలకు సాగునీరు విడుదల చేయాలని తుమ్మల ఆదేశం



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి: పాలేరు ఎన్.ఎస్.పీ ఎడమ కాలువ మరమత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, రైతులకు తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కూసుమంచి మండలం మల్లాయిగూడెం వద్ద సాగర్ కాలువ మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువ మరమ్మత్తుల పనుల్లో జాప్యం అధికారుల మధ్య సమన్వయ లోపంపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్.ఎస్.పీ కాలువ మరమ్మత్తు పనులు నత్త నడకన సాగుతున్న తీరుపై ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తో మంత్రి మాట్లాడారు. పనులు జాప్యం పట్ల రైతులు ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇది నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృత్తం అయితే చర్యలు తప్పవన్నారు. సాగర్ ఆయకట్టు కింద పంటలు ఎండిపోతున్నాయని వ్యక్తం చేశారు. ప్రధానంగా వైరా ,కల్లూరు, సత్తుపల్లి, పెనుబల్లి ప్రాంతాలలో సాగర్ నీరు రాక పంటలు దెబ్బ తినే అవకాశం ఉందన్నారు. ఈ సమస్యను అధిగమించేలా సర్వశక్తులు ప్రయత్నించాలన్నారు. రైతన్నలకు ఎలాంటి కష్టం నష్టం రాకుండా చూసుకోవడమే మన కర్తవ్యం అన్నారు. రైతులకు సాగునీటి ఇబ్బంది లేకుండా మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు. ఏ ఒక్క రైతుకు ఇబ్బందులు లేకుండా సాగునీరు తక్షణమే అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రేపు ఉదయం లోగా పనులను పూర్తి చేసి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు.

# యుద్ధప్రాతిపదికన పనులు చేసి కాల్వను పునరుద్ధరించాలి

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
నిరంతరాయంగా పనులు పూర్తి చేసి రైతులకు నీళ్లు అందించాలి
పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను మంత్రి పరిశీలన

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్-23, ప్రజా జ్యోతి:పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను నిరంతరాయంగా, యుద్ధ ప్రాతిపదికన చేసి పూర్తి చేయాలనీ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి మంత్రి పాలేరు ఎడమ కాల్వ పునరుద్ధరణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనులు చేసే ప్రాంతంలో లైటింగ్ సరిపడేంత లేకపోవడం గమనించిన మంత్రి లైట్లు ఏర్పాటు చేసి పనులు నిరంతరాయంగా చేసి పూర్తి చేయాలనీ ఆదేశించారు. పనులు ఆశించిన మేరకు పురోగతిలో లేకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి సామర్థ్యం మేరకు పనులు నిర్వహించి కాల్వ పునరుద్ధరణ చేసి రైతులకు సాగునీరు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పనుల పరిశీలన కార్యక్రమంలో మంత్రి వెంట ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సిఇ విద్యాసాగర్, ఎస్ఇ నర్సింగ్ రావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి



బోనకల్,సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి:మండల నోడల్ అధికారి దామల పుల్లయ్య సోమవారం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలని సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించలన్నారు.10వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధనకు కృషి చేయాలనీ విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

# త్రాగునీటి ఇబ్బందులు రానివ్వొద్దు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:ఖమ్మం నగరంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమీషనర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో సోమవారం సమావేశమయ్యారు. నీటి ఎద్దడి సమస్య పరిష్కారం, తదితర సమస్యలపై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మున్నేరు వరదల వల్ల మరమ్మత్తుకు గురైన మోటార్ల వల్ల నగరంలోని తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాత్రిలోగా సమస్యను పరిష్కరించి, నీటి సమస్య రానివ్వకుండ చూడాలని అధికారులను ఆదేశించారు.

# నేలకొండపల్లి మార్కెట్ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన కంచర్ల సుధీర్ రెడ్డి.



కూసుమంచి సెప్టెంబర్23 ప్రజా జ్యోతి : కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కంచర్ల సుధీర్ రెడ్డి నేలకొండపల్లి మార్కెట్ డైరెక్టర్ గా సోమవారం ప్రమాణస్వీకారం చేశారు.. తొలినాళ్ళ నుండి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రధాన అనుచరుడిగా ఉండేవారు.. గ్రామంలో కాంగ్రెస్ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడే తత్వం ఉన్న సుధీర్ రెడ్డి కి మార్కెట్ డైరెక్టర్ గా అవకాశం ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. రానున్న రోజుల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆలోచనకి అనుకూలంగా నడుచుకుంటానని అన్నారు.. ప్రమాణ స్వీకారం సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# అన్ని రంగాలలో విద్యార్థులు రాణించాలి.... మట్టా.



సత్తుపల్లి సెప్టెంబర్23 ప్రజా జ్యోతి.: విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో వేంపాటి మోహన్రావు ఆర్ట్స్ అకాడమీలో ఇటీవల నిర్వహించిన కూచిపూడి డాన్స్ లో వివిధ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లు అవార్డులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రంగాలలో పట్టు ఉండాలని, చదువు ఒకటే కాకుండా చదువుతోపాటు అన్నిట్లలో తెలిసి ఉంటే రాబోయే రోజుల్లో స్వతంత్రంగా జీవించటానికి అవకాశం ఉంటుందని చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పాఠశాల యాజమాన్యం నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, రఫీ, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,కమల్ పాషా,రాకేష్,యూనిస్ తదితరులు న్నారు .రెడ్డి,మిషన్ భగీరథ సిబ్బంది ఎంపీ డబ్ల్యూ వర్కర్స్ మండల పరిషత్ కార్యాలయం నందు ఘనంగా సన్మానించారు.

# మధిర డివిజన్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈగా ఎర్ర శ్రీనివాస్ పదోన్నతి



బోనకల్,సెప్టెంబర్ 23,ప్రజా జ్యోతి::మండల మిషన్ భగీరథ జేఈగా పనిచేసిన ఎర్ర శ్రీనివాస్ మధిర డివిజన్ మిషన్ భగీరథ డీఈగా పదోన్నతి పొందారు. శ్రీనివాస్ ఇప్పటివరకు బోనకల్ మండలం మిషన్ భగీరథ జేఈగా పనిచేయడం జరిగింది. పదోన్నతి పొందిన శ్రీనివాసరావును సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల అదనపు ఎంపీడీఓ వివిఎస్ శాస్త్రి,ఇరిగేషన్ ఏఈ కూరపాటి రాజేష్,పంచాయతీరాజ్ జేఈ నవీన్ ఆర్డబ్ల్యూ జేఈ చంద్రశేఖర్

# విలీన గ్రామాల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

15వ డివిజన్ అభివృద్ధికి కోటి 35 లక్షల మంజూరు

35 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

జాతీయ రహదార్ల ద్వారా ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటు

సర్వీస్ రోడ్ల ద్వారా ఖమ్మం పట్టణానికి మరింత వెసలుబాటు

ఖమ్మం నగరంలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





ఖమ్మం, సెప్టెంబర్ 23:ఖమ్మం నగరంలోని విలీన గ్రామాల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ అల్లీపురంలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు రూ. 35 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో ఉంటే అభివృద్ధికి అధిక నిధులు వస్తాయని గతంలో ప్రభుత్వాలను ఒప్పించి విలీనం చేసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణంలో ఉన్న సౌకర్యాలు ప్రజలకు అందాలని, అన్ని కాలనీలలో కూడా సీసీ రోడ్లు, డ్రైయిన్లు ఉండాలని అన్నారు.మంచినీటి సరఫరా, విద్య, వైద్య సౌకర్యాలు అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో పని చేశామని అన్నారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్లను డబుల్, ఫోర్ లైన్ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నామని, జాతీయ రహదారులు ఖమ్మం పట్టణానికి రాకుండా, నేరుగా ఇతర జిల్లాలకు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దేవరపల్లి, రాజమండ్రి, అమరావతి, విజయవాడ జాతీయ రోడ్లు త్వరలో వస్తాయని, వీటి ద్వారా ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు వచ్చే అవకాశం ఉందని అన్నారు. జాతీయ రోడ్లకు సర్వీస్ రోడ్లు వేసి ఖమ్మం పట్టణానికి మరింత వెసలుబాటు తీసుకొని వస్తామని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించు కుంటూ విలీన గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని మంత్రి తెలిపారు. తెల్ల రేషన్ కార్డు లేని రైతులను కుటుంబ సర్వే ద్వారా నిర్ధారణ చేసి, రుణమాఫీ పథకం వర్తింప చేస్తామని అన్నారు. 2 లక్షల పైన ఉన్న రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రెండు లక్షలు పైన ఉన్న మొత్తం కట్టిన వారికి రెండు లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. రుణమాఫీ పూర్తయిన రైతులకు కొత్త అప్పులు వస్తాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరంలోనే 31 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ మాత్రమే నని అన్నారు. రుణమాఫీ పథకం తర్వాత రైతు భరోసా పథకం అమలు అవుతుందని అన్నారు. రైతుల పంటలకు కూడా పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి తెలిపారు. రోజుకు 50 కోట్లు ఖర్చు చేసి రైతులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నామని మంత్రి తెలిపారు. సన్నాలు పండించే రైతులకు 500 రూపాయల బోనస్ ప్రకటించామని అన్నారు. క్వింటాల్ కు వెయ్యి రూపాయలు నష్టం వచ్చినప్పటికీ తడిచిన పెసర్లను మద్దతు ధరపై కొనుగోలు చేశామని తెలిపారు. మొక్కజొన్నలు, సోయా, పొద్దు తిరుగుడు, కందులు, ఎర్ర జొన్నలు మొదలగు పంటలకు మార్కెట్ లో ధర లేని సమయంలో వేల కోట్ల నష్టం వచ్చినప్పటికీ రైతులను నిలబెట్టాలని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. 15వ డివిజన్ కార్పొరేటర్ కరుణ ప్రతిపాదనల మేరకు విలీన గ్రామాల అభివృద్ధికి కోటి 35 లక్షల మంజూరు చేస్తున్నామని అన్నారు. ఎస్సీ కాలనీలో పూర్తి స్థాయి సిసి రోడ్, డ్రైయిన్లు వేయాలని అన్నారు. పెండింగ్ అభివృద్ధి పనులకు నిధులను త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సహాయ కమీషనర్ సంపత్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి.. అదనపు కలెక్టర్

జిల్లా ప్రధాన ఆసుపత్రి తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి: ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్, జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించిన అదనపు కలెక్టర్, విధులకు వైద్యులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ఓ.పి., ఫార్మసీ, తల్లి పాల కేంద్రం, వార్డులు పరిశీలించారు. రోగులతో మాట్లాడి, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.





# నా ఖమ్మం కోసం నేను విరాళాలను జవాబుదారీ తనంతో వినియోగిస్తాం

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**వరద బాధితుల సహాయార్థం ముందుకు వచ్చిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు**

**నా ఖమ్మం కోసం నేను కార్యక్రమం క్రింద 2.75 క్వింటాళ్ల బియ్యం, పప్పు, 20 వేల రూపాయలు నగదు విరాళం అందజేత**

**గ్లోబల్ హై స్కూల్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:నా ఖమ్మం కోసం నేను కార్యక్రమానికి వచ్చిన విరాళాలను జవాబుదారీతనంతో వినియోగిస్తామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.సోమవారం నా ఖమ్మం కోసం నేను అనే నినాదంతో వరద బాధితుల సహాయార్థం నాగులవంచకు చెందిన శ్రీ గ్లోబల్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు, కళాశాల చైర్మన్, డైరెక్టర్, ఉపాధ్యాయులతో



కలిసి సేకరించిన 2.75 క్వింటాళ్ల బియ్యం, పప్పు, వంట నూనె, ఇతర సామాగ్రి, 20 వేల రూపాయల నగదును జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఖమ్మంలో వచ్చిన వరదల నేపథ్యంలో బాధితులకు సహాయం చేసేందుకు ఖమ్మం ప్రజలు ముందుకు వచ్చేలా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆలోచన మేరకు నా ఖమ్మం కోసం నేను అనే వినూత్న కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని అన్నారువరద బాధితుల సహాయార్థం గ్లోబల్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు ముందుకు రావడం చాలా ప్రశంసనీయం నా ఖమ్మం కోసం నేను అని చేపట్టిన కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని, పౌరుల నుంచి ఇప్పటి వరకు 14 లక్షల రూపాయలు, కొన్ని టన్నుల ఆహారపు సామాగ్రి విరాళం క్రింద వచ్చాయని అన్నారు. నా ఖమ్మం కోసం నేను కార్యక్రమం క్రింద వచ్చిన విరాళాలను వరద బాధితుల విద్య, వైద్యం కోసం వినియోగించడం జరుగుతుందని తెలిపారు. విరాళం క్రింద వచ్చిన ప్రతి రూపాయిని ఎలా వినియోగిస్తున్నామో జవాబుదారీ తనంతో తెలియజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ దీక్ష రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజావాణిలో భాగంగా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్**



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 23, ప్రజా జ్యోతి:పజా సమస్యలను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి లు కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా మత్సకారుల సహకార సంఘం సభ్యులు, జిల్లా కలెక్టర్ ను కలిసి ఇటీవల వచ్చిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా మత్స్యకారులు అన్ని సంఘాల పరిధిలోని జల వనరులలో లక్షలాది రూపాయల విలువైన చేప పిల్లలను వదలగా, అంతా కొట్టుకుపోవడం వల్ల కోట్లాది రూపాయల విలువైన సంపదను కోల్పోయామని, ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు అందజేయగా, జరిగిన నష్ట వివరాలను ప్రభుత్వానికి పంపి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.చింతకాని మండలం ప్రొద్దుటూరు ఎస్సీ కాలనీకి చెందిన తూడెం మరియమ్మ అనే రైతు తమ కుటుంబానికి ఉన్న 1,42,669 రూపాయల పంట రుణాలను రుణమాఫీ పథకం క్రింద మాఫీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైరా మండల కేంద్రానికి చెందిన వి. డేవిడ్ బీసీ సంక్షేమ గురుకులంలో 5వ తరగతి ప్రవేశం కొరకు పరీక్ష రాయగా అశ్వరావుపేట లో సీటు వచ్చిందని, అమ్మా, నాన్న ఆరోగ్యం బాగా లేనందున అంత దూరం వెళ్ళలేక పోతున్నానని, దగ్గర్లోని బీసీ సంక్షేమ గురుకులాల్లో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేయగా, జిల్లా బీసీ అభివృద్ధి అధికారికి రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఓల్డ్ ఎన్టీఆర్ కెనాల్ కొరకు సేకరించిన 34.5 కుంటల భూమిని జేవిఆర్ ఓసి ప్రాజెక్టు 2 వారు తీసుకున్నందున భూమికి జారీ చేసిన అవార్డు ప్రకారం నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ నిర్వాసితులు దరఖాస్తు చేసుకోగా, భూ సేకరణ అధికారికి రాస్తూ తనిఖీ చేసి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పెద్దగోపతి





గ్రామానికి చెందిన జి. కుమారి తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన నేలకొండపల్లి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం.

-మొదటిపేజీ తరువాయి

బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముందుగా పదవి ప్రమాణం చేసిన నూతన పాలకవర్గనికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నెల ప్రారంభంలో రాష్ట్రం మొత్తం భారీ వర్షాలు కురిశాయి. ముఖ్యంగా ఖమ్మం జిల్లా ,వరంగల్ ,సూర్యాపేట జిల్లాలో వచ్చిన వరదల్లో అనేక మంది నిరాశ్రయుల్యారు.ఎక్కడ పంట పొలాలను చూసిన ఇసుక మేటలు,కూట్టుకపోయిన పొలాలను చూస్తే ఎంతో ఆవేదనను చూశాము.. అందుకే వరద వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సంకల్పించి స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజులు జిల్లాలో పర్యటించి బాధితులను ఆదుకోవడం కోసం నష్టపోయిన ప్రతి ఎకరాకు 10,000 రూపాయలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది అని అన్నారు . నష్ట పరిహారాన్ని త్వరలోనే బాధితులకు అందజేస్తామని తెలిపారు. అలాగే రెపటిలోగా పాలేరు ఎడమ కాల్వ గండిని పూడ్చి రైతులకు నిరందిస్తామని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి అభినందనలు తెలిపారు. రాహుల్ గాంధీ నన్ను ,మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ కాంగ్రెస్ పార్టీ లోకి రమ్మనప్పుడు మీకు ఒకటే మాట చెప్పాను ఖమ్మం నియోజకవర్గం ,పాలేరు నియోజకవర్గం రెండు కాదు ఒకటే .అభివృద్ధి కోసం అందరం కలిసి పనిచేయాలని సూచించారు. వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు , రెండు లక్షలు రైతు రుణమాఫీ చేస్తానని చెప్పారు. నేలకొండపల్లి మార్కెట్ అభివృద్ధి లో తన పాత్ర ఉందని..నూతనంగా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన వెన్నుపూసల సీతారాములు కి ఎటువంటి అవసరం ఉన్న అండదండలు పుష్కలంగా ఉంటాయి అని చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ల చైర్మన్లు రాయల నాగేశ్వర్ రావు , మువ్వ విజయబాబు ,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ , మహిళ నాయకురాలు బేబీ స్వర్ణ కుమారి ,సాధు రమేష్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు , గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు, మహిళలు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు పిల్లలకు విలువలు, క్రమశిక్షణ నేర్పాలి





**అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**

**10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాల సాధనకు కృషి**

**ఏన్కూర్ మండల కేంద్రంలో కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

ఖమ్మం, సెప్టెంబర్ 22, ప్రజా జ్యోతి:కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదువు కుంటున్న పిల్లలకు చిన్నతనం నుంచే విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి విలువలు మొదలైనవి నేర్పించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు.ఆదివారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ ఏన్కూర్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని కిచెన్, డార్మెటరీ మొదలగు ప్రదేశాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థినులకు విద్యా బోధన చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో బాలికలకు మంచి విద్యతో పాటు క్రమశిక్షణ విలువలు నేర్పాలని తెలిపారు. చిన్నతనం నుంచి మంచి విలువలతో కూడిన మోరల్ కథలు



బోధించాలని అదనపు కలెక్టర్ సూచించారు.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో 10వ తరగతి విద్యార్థినులు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, ఓటరు నమోదు, మార్పులు చేర్పులకు సంబంధించి దరఖాస్తుల పరిశీలన, స్వీకరణకై చేపడుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియను తనిఖీ చేశారు. ప్రక్రియ వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ విద్యాసంస్థల ధన దాహానికి బలవుతున్న విద్యార్థులు

-మొదటిపేజీ తరువాయి

ప్రమాదవశాత్తు కిందపడి గాయాలైనట్టు కాలేజీ నుంచి తల్లిదండ్రులకు సమాచారం అందగా తల్లిదండ్రులు వాళ్ళ కుటుంబ సభ్యులతో కలిసి ఉదయం కాలేజీకి చేరుకున్నప్పటికీ రాత్రి 7 గంటల వరకు ఆ పిల్లగాడు గురించి ఎటువంటి సమాచారం ఇవ్వకపోగా కనీసం హాస్పిటల్లో కానీ కాలేజీలో గాని తమ పిల్లాడిని చూయించటం లేదని అసలు బతికున్నాడో లేదో తెలియడం లేదని తల్లిదండ్రులు బిగ్గరగా ఏడుస్తూ వాళ్ల గోస ను వెళ్లబుచుకున్నారు.

**ఎస్ ఆర్ కాలేజీల్లో పర్యవేక్షణ లోపంతో**

పిట్టల్లా రాలుతున్న అధికారులు కానీ ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకోవటం లేదని చనిపోయిన పిల్లలకు రేట్లు కట్టి కళాశాల యాజమాన్యం వద్ద డబ్బులు వసూలు చేస్తూ పిల్లలని బలి పశువులు చేస్తున్నారని వారి కుటుంబ సభ్యులు ఆరోపించారు. తాము ఉదయం కళాశాలకు వచ్చినప్పటికీ కళాశాలకు సంబంధించిన ఎవరు తమని సంప్రదించలేదని తాము ఫోన్ చేసినప్పటికీ యాజమాన్యం ప్రిన్సిపాల్ సిబ్బంది ఎవరు పట్టించు కోవటం లేదని వాళ్ళ ఆరోపించారు. ఇది ఇలా ఉంటే సాయంత్రం మూడు గంటల సమయంలో విద్యార్థి లోకేష్ చనిపోయినట్లు పోలీసులు ధ్రువీకరించినప్పటికీ రాత్రి 7 గంటల వరకు కళాశాల వద్ద ఆందోళన చేస్తున్న వారి కుటుంబ సభ్యులకు చనిపోయిన వ్యక్తిని చూయించడం కానీ హాస్పటల్లో దరిదాపులకి రానివ్వడం కానీ చేయక పోవటంతో అనేక అనుమానాలకు దారి తీస్తుంది. ఉదయం పూట ఇంటర్ విద్యాశాఖ అధికారి కళాశాలకు వచ్చినప్పటికీ కనీసం తమను కలవలేదని తాము కలవాలని ప్రయత్నించినప్పటికీ దగ్గరకు రానివ్వలేదని ఆరోపించారు. ఇక్కడ జరుగుతున్న వరుస హత్యలు, ఆత్మహత్యలకు సంబంధిత అధికారులు అందరూ బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 30 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి యస్.ఆర్ కాలేజి యాజమాన్యంపై 306 సెక్షన్ కింద పోలీస్ కేసు నమోదు చేయాలని,

**ప్రభుత్వానికి చెడ్డ పేరు చేస్తున్న ఇటువంటి కార్పొరేటు కాలేజీలను నిషేధించాలని**

టిపిటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు డిమాండ్ చేశారు. ఖమ్మం పట్టణంలో ఉన్న జూనియర్ కాలేజీ యాజమాన్యంపై తక్షణమే పోలీస్ కేసు నమోదు చేసి శిక్షించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు.ఖమ్మం పట్టణంలో రెండు సంవత్సరాల క్రితం పెట్టిన ఎస్ఆర్ జూనియర్ కాలేజీలో ఇప్పటివరకు నలుగురు విద్యార్థులు చనిపోవడం బాధాకరమని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ , కాలేజీలు పెట్టేది విద్యార్థులను చంపటానికా? ఆ తల్లిదండ్రులకు పుత్ర శోకం మిగిల్చటానికా ?చెప్పాలని అన్నారు. వరుస గా ఈ రెండు సంవత్సరాల్లో సుమారు నలుగురి విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని, కొంతమంది యాజమాన్యం వేధింపులతో చనిపోవడం క్షమించిన రాని నేరమని అన్నారు. కారణం ఏదైనా, ఒకే కాలేజీలో రెండు సంవత్సరాల వ్యవధిలోని నలుగురు విద్యార్థులు చనిపోవడం కాలేజీ నిర్లక్ష్యానికి ,కాలేజీలో క్రమశిక్షణ లేదంటానికి ప్రత్యక్ష సాక్ష్యమని అన్నారు. ఎస్సార్ కాలేజీలో వరస మరణాల పైన తక్షణమే విచారణ జరిపించి ,కారకులైన యాజమాన్యం పైన, వ్యక్తుల పైన కఠినమైన చర్యలు తీసుకొని పోలీస్ కేసు నమోదు చేయాలని అన్నారు. కాలేజీ ఇంచార్జి విజయ భాస్కర్ రెడ్డి కి కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ చేతకాదని, కాలేజీని క్రమశిక్షణలో నడిపే సత్తా లేదని ఇదే విషయాన్ని ఒకసారి కాలేజీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి దృష్టికి తీసుకుపోయిన సందర్భం ఉందని అన్నారు. కాలేజీ ఇన్చార్జి గా విజయ భాస్కర్ రెడ్డి విఫలమైనందున తక్షణమే ఆయనను అక్కడి నుంచి తొలగించాలని ,మునుముందు విద్యార్థుల ఆత్మహత్యలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని , కారణమేదైనా కాలేజీ క్యాంపస్ లోని విద్యార్థి చనిపోయిన దృష్ట్యా సుమారు 30 లక్షలు నష్టపరిహారం ఆ కుటుంబానికి అందించాలని, ఇప్పటి వరకు చనిపోయిన నలుగురు విద్యార్థులు పైన న్యాయ విచారన జరపాలని అన్నారు. ఖమ్మం పట్టణంలో ఎస్ ఆర్ జూనియర్ కాలేజీ, శ్రీ చైతన్య, హార్వెస్టర్ కాలేజీలో కూడా ఇటువంటి సంఘటనలు జరిగిన సందర్భం ఉందని, అట్టి కాలేజీ యాజమాన్యం కూడా విద్యార్థుల సంక్షేమం కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని టిపిటిఎఫ్ డిమాండ్ చేస్తుంది. విద్యార్థి మృతి పై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఎస్సార్ కళాశాలను తక్షణమే మూసివేయాలని పి డి ఎస్ యు నాయకులు డిమాండ్ చేశారు.

ఈ విషయమై ఖమ్మం అర్బన్ పోలీస్ ఇన్స్పెక్టర్ ను వివరణ కోరగా 23 న తెల్లవారి జామున 01:48 గంటల సమయంలో ఖమ్మం పోలీస్ హౌసింగ్ కాలనీ లోని ఎస్ ఆర్ కాలేజీ ముందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నటువంటి మట్టపల్లి లోకేష్ (16) అనే విద్యార్థి ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుంచి పడి గాయాలైనట్లు తమకు సమాచారం అందిందని తెలిపారు. విద్యార్థి మట్టపల్లి లోకేష్ జి తిరుమలగిరి గ్రామం చివ్వెంల మండలం సూర్యాపేట జిల్లాకు చెందినట్లు తెలిపారు. కాలేజీ హాస్టల్ రెండవ అంతస్తు నుండి కిందపడినాడని అతనిని ఖమ్మం లోని ఆరోగ్య హాస్పిటల్ కు తీసుకొని వెళుతున్నట్లు సమాచారం అందింది అన్నారు. సోమవారం మధ్యాహ్నం సుమారుగా మూడు గంటల సమయంలో చనిపోగా, మృతుడు తండ్రి తిరుపతయ్య కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే చనిపోయినాడని ఫిర్యాదు ఇవ్వగా అట్టి దానిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఇక్కడ విశేషమేమిటంటే రాత్రి 7:30 ప్రాంతంలో సైతం మృతి చెందిన విద్యార్థి బంధువులు తల్లిదండ్రులు అక్కడ ఆందోళన చేపడుతున్నప్పటికీ ఆ విద్యార్థిని వారికి చూపించక పోవడం విశేషం.